# మినీ కథ

# "ఆశ్చర్యం!"

విశాఖపట్నంలోని ఎల్. ఐ. సి. లో పని చేస్తున్న విశాల తమ్ముడు జానకిరామ్ తన రూమ్‌మేట్‌తో కలిసి ఆ ఆదివారం నాడు జూకి వెళ్లాడు. జానకిరాం, అతని రూమ్‌మేట్ శివం మాత్రమే కాక, మరో ఇద్దరు శివం ఫ్రెండ్స్ కూడా వచ్చారు. అందరూ సరదాగా కాసేపు చెట్లకింద కూచుని కార్డ్స్ ఆడుకున్నాక, జూలో మరో రౌండ్ వేద్దామని బైలుదేరారు.

స్నేహితులతో కలిసి నవ్వుతూ, జోక్స్ వేస్తూ తిరుగుతున్న జానకిరామ్ దూరంగా ఏనుగు దగ్గర నిలబడిన వ్యక్తిని చూసి నిర్ఘాంతపోయాడు.

అతను సాక్షాత్తు తన పెద్దబావగారు. విశాల భర్త కాశీపతిరావు.

జానకిరాంని విభ్రాంతికి లోనుచేసింది కాశీపతిరావు జూకి రావటం కాదు, అతనికి అతిచేరువగా నిలబడి అతని చెయ్యి పట్టుకుని వూపుతూ, నవ్వుతూ ఏదో మాట్లాడుతున్న స్త్రీ.

విశాల, కాశీపతిరావు కూడా విశాఖపట్నంలోనే వుంటున్నారు. వాళ్లు వుండేది ఒక చిన్న అద్దె ఇంట్లో. అసలే యిరుకుగా వుండే ఆ ఇంట్లో తను కూడా వాళ్ళ మధ్య దేనికని జానకిరామ్ వేరే రూం తీసుకుని వుంటున్నాడు. ప్రతి ఆదివారం అక్కగారింటికి వస్తాడు. ఒక్కోసారి తమ్ముడితో కలిసి వచ్చే శివాన్ని కూడా తమ్ముడి లాగే ఆదరిస్తుంది విశాల.

ప్రస్తుతం విశాల వూళ్ళోలేదు. పుట్టింటికి వెళ్ళి వారం రోజులవుతోంది. మరో పది రోజులదాకా రాదు. ఈ అవకాశాన్ని తీసుకుని కాశీపతిరావు ఎవరితోనో .....

బావగారినే నిర్ఘాంతపోయి చూస్తున్న జానకిరాం అతను ఆమె భుజం తట్టి, జబ్బమీద సరదాగా చిన్న దెబ్బ వెయ్యటం చూసి మరింత ఇబ్బందిగా ఫీలయ్యాడు.

ఇంతలో జానకిరాం చూపుల్ని చూసి ఆశ్చర్యపోయిన శివం కూడా అతను చూస్తున్న వేపు చూసి నిర్ఘాంతపోయాడు. జానకిరాం కళ్ళల్లో కనబడుతున్న అభ్యర్థనని చూసి ఏమీ ఎరగనట్టు మామూలుగా మాట్లాడుతూ స్నేహితుల్ని మరోవేపు మళ్ళించాడు.

జూనించి రూమ్‌కి తిరిగివచ్చిన చాలా సేపటిదాకా బాధపడుతూనే వున్నాడు జానకిరాం.

"అక్క చాలా ఆత్మాభిమానం గల మనిషి. తన తప్పు లేకుండా ఎవరైనా చిన్న మాట అన్నా ఎంతో బాధపడిపోతుంది. దాని మనసు చాలా సున్నితం! దానికి విషయం తెలిసిందంటే అదెలా ఫీలవుతుందో వూహించుకోవటానికే భయంగా వుంది నాకు!" అన్నాడు శివంతో.

శివం ఏమీ మాట్లాడలేక పోయాడు.

"కాని ఈ విషయం దాని దగ్గర దాచటానికి వీల్లేదు. పబ్లిగ్గా పార్కులవెంట తిరుగుతున్న మనిషి ఇంకా ఏం కొంప ముంచుతాడో!! అతను కాస్త లూజ్ అన్న విషయం నాకు అనుమానమే గానీ ఇంతకి తెగిస్తాడనుకోలేదు. వెంటనే అక్కని రమ్మని ఉత్తరం వ్రాస్తాను!" అన్నాడు.

* * *

అక్కా,

నీకి విషయం చెప్పాలంటే నాకు చాలా బాధగా వుంది. అయినా చెప్పక తప్పదు. ఇక్కడ బావ ప్రవర్తన ఏమీ బాగాలేదు. నువ్వు వెంటనే బైలుదేరి వచ్చి నీ ఇంటిని కాపాడుకో.

ఇట్లు
నీ తమ్ముడు
జానకిరాం

అన్న ఉత్తరం చదివి విశాల చాలా ఖంగారు పడింది. ఆమె ఆలోచనలు పరిపరి విధాల పోయాయి. గతంలో భర్తవల్ల తాను పడ్డ అనేక ఇబ్బందులన్నీ వరసగా గుర్తొచ్చాయి. ఇప్పుడు మళ్ళీ మరొకసారి అనేక బాధలు పడాలన్నమాట.

"ఛ... ఛ బుద్ధితక్కువై పెళ్ళి చేసుకున్నాను!" అనుకుంది, స్వంత ఇంట్లో హాయిగా అన్యోన్యంగా జీవిస్తున్న తల్లిదండ్రుల్ని చూసి.

అసలు సంగతి చెప్పి తల్లిదండ్రుల్ని బాధ పెట్టడం ఇష్టంలేని విశాల....

'ఆయనకి ఒంట్లో బాగాలేదుట. నన్ను వెంటనే రమ్మని తమ్ముడు వుత్తరం రాశాడు.' అని చెప్పి వెంటనే బైలుదేరింది."

ఇల్లు చేరుకునేసరికి ఇల్లు తాళంవేసి వుంది. తనదగ్గరున్న డూప్లికేట్ కీతో తాళాలన్నీ తీసుకుని లోపలికి వెళ్ళింది. ఇల్లంతా అడవిలా వుంది.

"వంట చేసుకోవటం లేదన్నమాట!" అనుకుంది దుమ్ము పేరుకున్న గేస్ స్టౌని చూసి.

నూతిలోంచి నీళ్ళు తెచ్చుకుంటూ పెరటి అరుగుమీద కూర్చుని బియ్యం ఏరుతున్న ఇంటావిడని పరిశీలనగా చూసింది. ఆవిడ ప్రసన్నంగానే కనబడింది. "అప్పుడే వచ్చేశారా!!" అని పలకరించింది కూడా.

అప్పటికి విశాల మనసు కాస్త కుదుటబడింది.

"మీవారు కేంప్‌కి వెళ్ళినట్టున్నారు. బ్రీఫ్‌కేస్ తీసికెళ్తుంటే చూశాను!" అని చెప్పింది ఇంటావిడ.

"మా ఇంట్లోకి వచ్చేవాళ్ళనీ వెళ్లేవాళ్ళనీ వాళ్ళ చేతుల్లోని వస్తువుల్నీ చూడటం తప్ప నీకు వేరే పనేముంది?" అనుకుంటూ తల వూపి వచ్చేసింది.

బట్టలు మార్చుకుని తయారై తమ్ముడి రూంకి బైలుదేరింది. తలుపు తాళం వేసి వస్తుంటే వీధిగదిలో కూర్చుని బియ్యం ఏరుతూ ఇటే చూస్తున్న ఇంటావిడ కనబడింది. ఎక్కడికి వెళ్తోందో చెప్పకపోతే తర్వాత సణుగుతుందని తెలుసు విశాలకి.

"మా తమ్ముడి దగ్గరకి వెళ్తున్నాను! ఆయనొస్తే చెప్పండి!" అని చెప్పి బైలుదేరింది.

విశాల వెళ్ళేసరికి జానకిరాం, శివం ఇద్దరూ రూమ్‌లోనే వున్నారు. ఇద్దరూ జాలిగా చూస్తూ ఆహ్వానించారు విశాలని.

విశాల కూర్చుంటూ ఆతృతగా, "ఏమిట్రా అంత గాభరాగా వుత్తరం రాశావ్?" అంది.

జానకిరాం బాధగా జరిగింది చెప్పసాగాడు.

శివం మౌనంగా తలవంచుకుని వింటున్నాడు.

జానకిరాం చెబుతున్నది వింటున్న విశాల కళ్ళు ఆశ్చర్యంతో పత్తికాయల్లా విచ్చుకున్నాయి.

అంతా విన్నాక, "ఓరి నీ ఇల్లు బంగారంగానూ! ఇంతాచేస్తే ఇదట్రా?! నేనింకా ఏమిటో అనుకుని హడిలిపోయాను. అసలా వుత్తరం చూశాక వచ్చిన వణుకు ఇంకా తగ్గలేదంటేనమ్ము!" అంది కుర్చీలో రిలీఫ్‌గా వెనక్కి వాలుతూ.


జానకిరాం, శివం నిర్ఘాంతపోయారు.

"ఏమిటే, ఇది నీకు బాధగా లేదూ?" అన్నాడు జానకిరాం ఇంకా నమ్మలేనట్టు.

"బాధా, సరేలే! దీనికి బాధెందుకు? ఎవరి దగ్గరకో వెళితే వెళ్ళనీ. మోజుతీరిపోతే ఇట్టే వచ్చేస్తారు. మోజున్నా నా

## మినీ కథ

# అమృత



కొచ్చే బాధ, సన్నాయున పెట్టే బాధా ఏమీలేదు. ఆర్థికంగా కూడా పెద్దనష్టం కాదు! నాకు అనుభవమేగా .." అంటూ నవ్వి, "ఇంకా నేను మీ బాబ దుడుకుతనాన్ని బట్టి ఇంటి వాళ్ళతో గతంలోలాగే ఏదో పేచీ వచ్చిందనుకున్నాను. మూడు వేల రూపాయల ఎడ్వాన్స్ పోసి దిగిన ఇల్లు. ఇంకా దిగి ఆరునెల్లు కూడా కాలేదు. అప్పుడే మరో ఇంటికి మారాలా భగవంతుడా, అసలే అద్దెలు పెరిగిపోయాయి. కట్నం తోటి లాంఛనంలా ఎడ్వాన్సులూ పెరిగిపోయాయి. ఇంతా చేస్తే మంచి యిల్లు దొరకదు. దిగిన ఇంట్లో అత్తగార్ని మించి కట్టుబాట్లూ, ఆంక్షలూ, మనం కొత్త కోడలి కంటె వినయంగా అయిందానికీ కానిదానికీ కూడా నోరు మూసుకుని వుండటం, అసలు రానికి దానికి వాళ్ళని పట్టాల్సొచ్చే కాకాలూ ఇవన్నీ తల్చుకుని ఒళ్ళు మంట పుట్టింది. అయినా, "వచ్చి నీ ఇంటిని కాపాడుకో" అని రాస్తారక్రటా వెధవ వుపమానాలూ సుష్పాసూ. హడిలి చచ్చాను!

అంది.

జానకిరాం. శివం నోరు వెళ్ళబెట్టి చూస్తున్నారు.

విశాల లేచింది. "సర్లే, మీ బాబ దేంప్ తెళ్ళారుట. మేం అద్దెకి తీసుకున్న అత్తగారు చెప్పింది. రాత్రికి నాకు తోడుగా పడుకుంటుంపుగాని పదు!" అంది.

జానకిరాం నోరు తెరుచుకునే విశాల ననుసరించాడు, అనే పరిస్థితిలో వున్న శివాన్ని వెనక వదిలేసి.